ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 318-L (RS)**

**Code No. : 318-L (RS)**

# ಡಿ.ಎಲ್.ಎಡ್. ಪ್ರಥಮ ವರ್ಷ

# D.El.Ed. FIRST YEAR

# ಕಲಿಕೆಯನ್ನು ಅನುಕೂಲಿಸುವುದು (ಕಿ.ಪ್ರಾ.ಶಾ.) — ಪರಿಸರ ಅಧ್ಯಯನ

## FACILITATING LEARNING ( LPS ) — ENVIRONMENTAL STUDIES

(ತೆಲುಗು ಭಾಷಾಂತರ)

(Telugu Versions)

**(ಪರಿಷ್ಕೃತ ಪಠ್ಯವಸ್ತು)**

**(Revised Syllabus)**

ದಿನಾಂಕ : 09. 10. 2020 ]
Date : 09. 10. 2020 ]

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60
Time : 10.00 A.M. to 1.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

**భాగము - I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమైనది. ఏదేని సరైన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. ప్రకృతి ఈ విశ్వంలోని ప్రతిజీవికి మరియు రాబోవుతరాలకు చెందినదే. ఈ నిర్వచనం ..................... విలువను వివరిస్తుంది.
   (A) సామాజిక (B) నైతిక
   (C) సౌందర్యాత్మక (D) సత్ ప్రవర్తన

2. గూడు కట్టుకుంటున్న పక్షిని వీక్షించడం .................. విచారణా చర్యకు ఒక ఉదాహరణ.
   (A) పరిసరంలో సహజ పరిసరం గురించి
   (B) పరిసరంలో కృత్రిమ పరిసరం గురించి
   (C) తరగతిలో సహజ పరిసరం గురించి
   (D) పరిసరంలో కృత్రిమ పరిసరం గురించి

3. భారతదేశం మరియు దక్షిణ ఆసియా పరిసర విషయాల విషయసూచి, ముఖ్యసూచి మరియు సారాంశాలుగల ఒక మాసిక సంగ్రహం ఇది
   (A) హార్న్ బిల్ (B) స్యాంక్చురి ఆసియా
   (C) గ్రీన్ ఫైల్ (D) డౌన్ టు అర్థ్

4. భౌతిక మరియు జైవిక పరిసరంలో సత్యాంశాలు, పరికల్పనల గురించి సరైన అవగాహననిచ్చుట ప్రాథమిక పాఠశాలలో విజ్ఞాన బోధనయొక్క ప్రముఖ ఉద్దేశం అని సిఫార్సు చేసినది

(A) ప్రాథమిక విద్య (B) జాతీయ విద్యా విధానం

(C) మొదలియార్ కమిషను (D) కొఠారి కమిషను

5. శిశువు దైనందిన పరిసరంలో సంపర్కం మరియు సమస్యా పరిష్కార నైపుణ్యం గడించెడి క్షేత్రం

(A) జ్ఞాన సంబంధితము (B) భావోద్వేగం

(C) సామాజికం (D) భాషాత్మకం

6. పరిసర అధ్యయనాన్ని ఈ కింది ఏ అంశాన్ని ప్రధానంగా పరిగణించి శిశుకేంద్రితం అని పరిణించబడింది

(A) ఉపాధ్యాయుల బోధన (B) పిల్లల స్వీయానుభవం

(C) ఉపాధ్యాయుల బోధనానుభవం (D) విషయాంశాలకు మరింత ప్రాముఖ్యత

7. ఔషధి సస్యాల గురించి కిందివారిలో ఎవరు పరిణామకారి ప్రాయోగిక తరగతులు బోధించగలరు

(A) పరిసరవాదులు

(B) స్థానిక నాటు వైద్యులు

(C) పరిసర వ్యవస్థ గురించి తెలిసిన వ్యక్తి

(D) స్థానిక ఆరోగ్యాధికారి

8. అనుభవాత్మక అభ్యసనను తరగతిలో ఉపయోగించుటవలన కలిగెడి అనుకూలత ఏదనగా

(A) ధనాత్మక దృష్టిని పెంపొందించుట (B) ఉపాధ్యాయులకు సహాయంచేయుట

(C) అభ్యసనను స్వతంత్రంచేయుట (D) కంఠస్థం చేయుటకు

9. భారతీయ సంస్కృతి ప్రకారం వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు పరిసరంయొక్క ప్రాకృతిక 'పంచతత్వాలు' అని పిలువబడెడి ఐదు అంశాలేవనగా

(A) భూమి, ఆకాశం, జలము, అగ్ని, ఆహారం

(B) భూమి, ఆకాశం, ఆహారం, జలము, అగ్ని

(C) భూమి, ఆకాశం, జలము, అగ్ని, వాయువు

(D) భూమి, ఆహారం, జలము, అగ్ని, వాయువు

10. కింది ఏ కారణంవలన ఉపాధ్యాయుడు తరగతియొక్క నిర్మాణాన్ని తెలిసికొనియుండాలి

(A) ప్రతి విద్యార్థి ప్రత్యేక అభ్యసనా సన్నివేశం కలిగివుంటారు

(B) అభ్యసనాశైలి ఒకేవిధంగా వుంటుంది

(C) విద్యార్థులతో ఆత్మీయంగా ఉండటానికి

(D) విద్యార్థులందరూ ఒకే సముదాయానికి చెందినవారైవుంటారు

## భాగము - II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. పరిసరంలో సస్యాహారప్రాణులు ఎక్కువయితే భూమిపై కలిగెడు *రెండు* పరిణామాలను విశ్లేషించండి.

12. పరిసర అధ్యయన బోధనలో ఉపాధ్యాయులకుగల *నాలుగు* సవాళ్ళను పట్టీచేయండి.

13. పరిసర అధ్యయనాన్ని ప్రాథమిక దశ విద్యలో పరిచయంచేయడమేనది. ఇందుకుగల *రెండు* కారణాలను తెల్పండి.

14. పరిసర అధ్యయనానికి సంబంధించి నాలుగు మైదానపు ఆటలు ( Outdoor games ) పట్టీచేయండి.

15. VI నుండి X సం|| వయసుగల పిల్లలు ప్రతిబింబించెడి *నాలుగు* మనోశాస్త్రీయ లక్షణాలను తెల్పండి.

16. 'పరిసరంపై సార్వజనీన ర్యాలీలు మరియు సభల ప్రభావం.' ఈ విషయాన్ని తరగతిలో ఎలా ఉపయోగించుకోవచ్చును ? *నాలుగు* అంశాలను రాయండి.

17. పరిసర అధ్యయనంయొక్క మారిన దృష్టికోణాన్ని కేంద్రీకరించడానికి ఆవాసం మరియు అభ్యసనా కేంద్రిత సమూహాలు ప్రాముఖ్యతనిచ్చిన *నాలుగు* అంశాలను తెల్పండి.

18. పరిసర అధ్యయనంలో సందర్భోచిత బోధనా అభ్యసనకై అభివృద్ధిచేయదగు *నాలుగు* సంపన్మూలాలను విశ్లేషించండి.

## భాగము - III

కింది వాటిలో ప్రతి ప్రశ్నకు మరొక పర్యాయ ప్రశ్న ఇవ్వబడింది. వాటిలో ఏదేని ఒకదానికి **(a)** లేదా **(b)** కి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. a) శిశువు ఎదుగుదలపై పరిణామంచూపెడి ఏవేని *ఐదు* అంశాలను వివరించండి.

*లేదా*

b) పరిసరంలో భౌతిక అంశాలతో జైవిక అంశాల పరస్పర అవలంబనాన్ని *రెండు* ఉదాహరణలతో వివరించండి.

20. a) జాతీయ పఠనాంశం చట్రం ( NCF ) 2005 ఆధారిత NCERT పాఠ్యాంశాలతో III నుండి V వ తరగతి వరకు పరిసర అధ్యయనపు *ఐదు* ఉద్దేశాలను సంక్షిప్తంగా వివరించండి.

*లేదా*

b) జాతీయ పఠనాంశం చట్రం ( NCF ) 2005 లో పరిసరం మరియు పిల్లల అభ్యసనంయొక్క అంశాలకు సంబంధించినట్లు ప్రాముఖ్యత నిచ్చిన *ఐదు* అంశాలను సంక్షిప్తంగా వివరించండి.

21. a) పరిసర అధ్యయనంలో సందర్భోచిత / స్థానిక విషయాల బోధనాభ్యసన ప్రయోజనాలేమిటి ?

*లేదా*

b) పరిసర అధ్యయనాన్ని కృత్యాధారిత లేదా అనుభవాల ఆధారితంగా చేయడవలన కలిగెడు ఐదు లాభాలను రాయండి.

22. a) పరిసర అధ్యయన తరగతిలో, తరగతి లోపల ఏర్పాటుచేయదగు ఏవేని పది కృత్యాలను పట్టీచేయండి.

*లేదా*

b) పాఠశాల పరిసరం పరిశుభ్రపరచు దిశలో మీ పాఠశాలలో చేకొనదగు కనీసం ఐదు కృత్యాలను పట్టీచేయండి.

23. a) సామాజిక మరియు సాంస్కృతిక సన్నివేశంలో నీటిని ఎలా ఉపయోగించవచ్చునో విశ్లేషించండి.

*లేదా*

b) ఏకదళ మరియు ద్విదళ సస్యాల నడుమగల కనీసం ఐదు వ్యత్యాసాలను ఉదాహరణాలతో తెల్పండి.

24. a) V వ తరగతి విద్యార్థులను విహారానికి తీసుకువెళ్ళడానికి మీరు చేసుకొను ఐదు సంసిద్ధతలను తెల్పండి.

*లేదా*

b) ఒక సస్యాన్ని అధ్యయనం చేయునపుడు ప్రాముఖ్యత నివ్వాల్సిన కనీసం పది అంశాలను రాయండి.

25. a) ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా మీరు ఒక రైతును మానవ వనరుగా ఎలా ఉపయోగించుకోగలరు ?

*లేదా*

b) మీ ఇంటి చుట్టూగల పరిసరాన్ని తరగతి బోధనా అభ్యసన సంపన్మూలముగా ఎలా ఉపయోగించుకుంటారు ?

26. a) పరిసర అధ్యయనంలో విషయాధారిత కూర్పు / సంయోజనం యొక్క ఐదు అనుకూలతలను వివరించండి.

*లేదా*

b) పరిసర అధ్యయనపు బోధనలో తెలిపెడు ఉదాహరణలు, సంఘటనలు ఒక్కొక్క ప్రదేశానికి వేర్వేరుగా ఉండటానికి కారణమేమిటి ?